ప్రజాశక్తి

సోమవారం 22 డిసెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పశు పోషకుల పరేషాన్!

• పశువైద్యశాలల్లో అందని మందులు • ప్రైవేటు దుకాణాల్లోని మందులే దిక్కు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పశువైద్య శాలలను ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయి. పశువుల వ్యాధుల నియంత్రణకు అవసరమైన కనీస మందులను పశువైద్యశాలలకు సకాలంలో సరఫరా చేయడం లేదు. దీంతో వ్యాధుల బారిన పడిన పశువులకు ప్రైవేటు మెడికల్ దుకాణాల్లో మందులు కొనుగోలు చేయాల్సి రావడం భారంగా మారుతోందని పశు పోషకులు వాపోతున్నారు.

కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం నగరపాలక సంస్థలో మూడు వేలకు పైగా ఆవులు, మరో రెండు వేలకుపైగా గేదెలు పోషిస్తున్నారు. పెంపుడు కుక్కలు, కోళ్ల తదితరాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. వ్యాధుల బారిన పడి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకువచ్చిన పశువుల చికిత్సకు అవసరమైన మందులు దుఖాణాల్లో కొనుక్కోవాలని చీటీలు చేతికి ఇస్తున్నారు. వ్యాధి బారిన పడిన పశువుల చికిత్సకు అవసరమైన యాంటిబయాటిక్స్, విటమిన్, మినరల్ మిక్సర్ వంటి కనీస మందులు

కొనుగోలు చేయాల్సి రావడం భారంగా మారుతోందని పశుపోషకులు వాపోతున్నారు. ఇక్కడే కాదు... జిల్లాలోని గుడివాడ వెటర్నరీ పాలిక్లీనిక్, 13 ప్రాంతీయ పశువైద్యశాలలు, 59 వెటర్నరీ డిస్పెన్సరీలు, 106 గ్రామీణ పశువైద్యశాలలు, పశువైద్య సహాయకులు పనిచేస్తున్న 85 రైతు సేవా కేంద్రాల్లోనూ, తొమ్మిది పశుఅంబులెన్స్‌ల్లోనూ పశువుల వ్యాధులకు అవసరమైన మందులు ఇవ్వడం లేదని పశుపోషకులు చెబుతున్నారు. జిల్లాలోని పశువైద్యశాలల పరిధిలోని పశువుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వాలు మందులకు బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయి. ఒక్కో పశువుకు సగటున ఏడాదికి రూ.22 ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ఏరియా వెటర్నరీ ఆసుపత్రులకు సగటున రూ.75 వేలు, వెటర్నరీ డిస్పెన్సరీలకు రూ.50 వేలు, గ్రామీణ పశువైద్యశాలలకు రూ.25 వేలు విలువైన మందులు ప్రభుత్వం సరఫరా చేయాలి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చివరి రెండు క్వార్టర్‌లు (ఆరు నెలల కాలానికి) సెప్టెంబర్ 30 నాటికి ప్రభుత్వం పశువైద్యశాలలకు మందులను అందించాలి. ప్రభుత్వ సరఫరా నిలిచిపోవడంతో మందుల కొరత ఏర్పడిందని ఆయా ఆసుపత్రుల్లో పశు వైద్యులు చెబుతున్నారు.

తగ్గుతున్న పశువులు, ఫౌల్ట్రీ కోళ్లు

పశుపోషణ, కోళ్ల పెంపకం వ్యవసాయ అనుబంధ రంగాలు. పాడి పాత అప్పులు, కోళ్ల కొత్త అప్పులు తీర్చుతాయనే నానుడి గ్రామీణ రైతు కుటుంబాల్లో ఉంది. ప్రభుత్వాల ప్రోత్సాహం లేకపోవడం, పోషణ గిట్టుబాటవ్వకపోవడంతో పరిస్థితులు తారుమారయ్యాయి. ఏటేటే (మిగతా 2లో)

గ్రామ పంచాయతీల పునర్విభజన!

• నేటితో ముగియనున్న ప్రతిపాదనల గడువు
• జిల్లా కార్యాలయానికి రెండు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామ పంచాయతీల పునర్విభజనకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. దీనికి ప్రభుత్వం విధించిన గడువు సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు రెండు పంచాయతీల విభజనకు మండల అభివృద్ధి అధికారి నుంచి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి ప్రతిపాదనలు అందడం ప్రాధాన్యత సంతరించుకుంది. చివరి రోజు సోమవారం మరికొన్ని ప్రతిపాదనలు వస్తాయని ఆశిస్తున్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయతీలో 3,200 మంది జనాభా నివశిస్తున్నారు. ఈ గ్రామ శివారు గ్రామంగా సింగన్నగూడెం ఉంది. గ్రామ పంచాయతీ సేవలను వినియోగించుకోవడానికి సింగన్నగూడెం ప్రజలు నాలుగు కిలోమీటర్లు ప్రయాణించి రంగన్నగూడెం వెళ్లాల్సి వస్తోంది. నందివాడ మండలం ఇలపర్రు గ్రామ పంచాయతీలో 3,500 మంది జనాభా నివసిస్తున్నారు. దీనికి శివారు గ్రామంగా ఉన్న లక్ష్మీనరసింహపురానికి గ్రామ పంచాయతీ ఇలపర్రుకు మధ్య మూడున్నర కిలోమీటర్ల దూరం ఉంది. ఈ క్రమంలోనే గ్రామ పంచాయతీ సేవల్లో సౌలభ్యం కోసం రంగన్నగూడెం, ఇలపర్రులను పునర్విభజించి సింగన్నగూడెం, లక్ష్మీనరసింహపురం గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని ఆయా పంచాయతీ పాలక వర్గాలు తీర్మానం చేశాయి. ఈ తీర్మానాలను ఎంపిడివోలు జిల్లా అధికారులకు పంపారు.

మరికొన్ని ప్రతిపాదనలు!

కృష్ణాజిల్లాలో 497 గ్రామ పంచాయతీలున్నాయి. పునర్విభజన జరిగితే పంచాయతీల సంఖ్య పెరుగుతుంది. పలు గ్రామ పంచాయతీలకు శివారు గ్రామాల మధ్య మూడు కిలోమీటర్లకుపైగా దూరం ఉంది. అయితే పాలకవర్గాలు తీర్మానం చేసిన తర్వాత మాత్రమే ఆయా పంచాయతీల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలను ఎంపిడివోలు జిల్లా అధికారులకు పంపాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు జిల్లాలో రెండు పంచాయతీల విభజనకు మాత్రమే ప్రతిపాదనలు అందాయి. చివరి రోజు సోమవారం మరికొన్ని గ్రామ పంచాయతీల నుంచి ఈ ప్రతిపాదలు అందే అవకాశం ఉంది.

రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి సర్వీసులు

• వంద ఎలక్ట్రికల్ బస్సులకు ప్రతిపాదన
• ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి దానం

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగర పరిధిలో వంద ఎలక్ట్రికల్ బస్సులు అవసరమని, వాటి కోసం ఆర్‌టిసి యాజమాన్యానికి ప్రతిపాదన పంపామని ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి యం.వై.దానం పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఆయా రూట్లలో అక్కడక్కడ ఇటీవల సర్వీసులు ఆగిపోతుండటం, చిన్న ప్రమాదాలకు గురికావడం వంటి సంఘటనల నేపథ్యంలో సర్వీసుల కండీషన్‌పై పలు సూచనలు చేసినట్లు తెలిపారు. పెరిగిన రద్దీకనుగుణంగా సర్వీసులను ఏర్పాటు చేసున్నట్లు చెప్పారు. ఆర్టీసి సర్వీసులు, వాటి పరిస్థితిపై జిల్లా ప్రజా రవాణా అధికారి 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: నూతన ఎలక్ట్రికల్ బస్సులు ఎప్పటిలోగా వస్తాయి?

జవాబు: ఎలక్ట్రికల్ బస్సులు ఎన్‌టిఆర్ జిల్లా అవసరాని కనుగుణంగా వంద సర్వీసులు అవసరమని ఆర్టీసి యాజమాన్యానికి ప్రతిపాదన పంపించడం జరిగింది. ఇవి ఎప్పుడు అందబాటులోకి వస్తాయనే సమాచారం అందుబాటులో లేదు. ఈ ఎలక్ట్రికల్ బస్సులకు ఛార్జింగ్ సెంటర్‌గా విద్యాధరపురం బస్ డిపోను కేటాయించడం జరిగింది. వీటికి సంబంధించి త్వరలోనే ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రయాణికుల రద్దీకనుగుణంగా విజయవాడ సిటీలోని ఎంజి రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డు, ఇతర ప్రధాన రూట్లలో నడపడం జరుగుతుంది.

ప్రశ్న: స్క్రాప్ బస్సుల పరిస్థితేమిటి?

జవాబు: ఎపిఎస్ఆర్‌టిసి నిబంధనల ప్రకారం ఒక బస్సు తన సర్వీసు కాలంలో 15 లక్షల నుంచి 20 లక్షల కిలోమీటర్లు తిరిగితే...అటువంటి వాటిని స్క్రాప్ కింద గుర్తించి, పక్కన పెట్టడం జరుగుతుంది. ఒక సర్వీసును 15 సంవత్సరాల పాటు నడుపుతారు. ఇలా తిరిగిన బస్సులు ఎన్‌టిఆర్ జిల్లాలో 200 సిఎన్‌జి, మరో 50 డీజిల్‌తో నడిచే సర్వీసులను గుర్తించడం జరిగింది. ఈ స్క్రాప్ సర్వీసుల స్థానంలో ఇతర జిల్లాల నుంచి తీసుకొచ్చిన సర్వీసులతో పాటు మరో వంద కొత్త సర్వీసులను భర్తీ చేసుకోవడం జరిగింది. ప్రయాణికుల రద్దీ కనుగుణంగా సర్వీసులను నడుపుతున్నాం.

ప్రశ్న: స్త్రీ శక్తి పథకం వల్ల ఒఆర్ ఎంత నమోదవుతుంది?

జవాబు: ఈ పథకం అమలులోకి వచ్చిన దగ్గర నుంచి విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా 75 నుంచి 80 శాతం యావరేజ్‌గా ఒఆర్ నమోదవుతుంది. దీనిలో (మిగతా 2లో)

టిడిపికి నూతన రథసారథులు

జిల్లా అధ్యక్షులుగా గురుమూర్తి, అనురాధ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

టిడిపి ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. కృష్ణాజిల్లా అధ్యక్షులుగా గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గోపు సత్యన్నారాయణ, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులుగా మాజీ జడ్‌పి చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబులను నియమించింది.

ఉమ్మడి కృష్ణాజిల్లాకు 2015-20 మధ్య కాలంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా గద్దె అనురాధ పని చేశారు. విద్యావంతురాలిగా, సౌమ్యురాలిగా, పార్టీ పట్ల అంకితభావంతో పాటు ఆమె భర్త గద్దె రామమోహన్‌రావు విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పలు దఫాలుగా గెలుస్తూ ఉన్నారు. మొదటి నుంచి టిడిపితో ప్రత్యక్ష రాజకీయ అనుబంధం ఉన్న గద్దె అనూరాధను జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం పట్ల జిల్లాలోని టిడిపి శ్రేణులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిట్టిబాబు ఇబ్రహీంపట్నం ఎంపిటిసిగా, భార్య రాధ టిడిపి తరుపున జెడ్‌పిటిసిగా పని చేశారు. ఇటీవల జరిగిన కొండపల్లి మునిసిపల్ ఎన్నికల్లో (మిగతా 2లో)

మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న సిఐటియు నాయకులు

కోలాటం చేస్తున్న మహిళలు

సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా

శ్రామిక ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ

సిఐటియు అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలోని జోడు బొమ్మల సెంటర్ జిప్లస్ త్రి అపార్ట్మెంట్ల దగ్గర శ్రామిక ఉత్సవాలు నిర్వహించారు. కళాకారులు భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, వెస్టన్ డాన్స్, ప్రధాని మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను పాటలు, నృత్యాల రూపంలో ప్రదర్శించారు. కళాకారులు పోటాపోటీగా వారి కళా ప్రతిభను చాటారు. అనంతరం శ్రామిక ఉత్సవ్‌లో పాల్గొన్న కళాకారులకు ప్రశంసాపత్రం, మెమొంటోలను సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి.కాశీనాథ్, సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎంవి సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి సర్వీసులు

సగటున 65 శాతం మహిళా ప్రయాణికులు కాగా, 35 శాతం పురుషులు ప్రయాణిస్తున్నారు. గత అక్టోబర్ మాసాన్ని పరిశీలిస్తే...92.63 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసి సర్వీసుల్లో ప్రయాణించగా...వీరిలో 62.86 లక్షల మంది మహిళా ప్రయాణికులున్నారు. ఉచిత బస్సు స్కీమ్ కింద జిల్లాలో సగటున నెలకు రూ.పదహారున్నర కోట్లు ఆర్టీసికి రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: అద్దె రూపంలో ఆర్టీసికి ఎంత రాబడి వస్తుంది?

జవాబు: విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్‌లో ఉన్న షాపుల ద్వారా నెలకు రూ. రెండున్నర కోట్లు అద్దెల రూపంలో రాబడి వస్తుంటే...జిల్లా వ్యాప్తంగా ఈ రూపంలో రూ.మూడు కోట్లు వస్తుంటుంది. ప్రతి షాపుకు అద్దె ఎంత ఉంటే...దానికి పది రెట్లు గుడ్‌విల్ రూపంలో చెల్లించాలి. ఎవరయినా ఎంఆర్‌పి కన్నా అదనంగా తినుబండారాలు, ఇతర వస్తువులు విక్రయించినా ఆర్టీసి నిబంధనల ప్రకారం ఫెనాల్టీ విధించడం జరుగుతుంది.

ప్రశ్న: విజయవాడ సిటీలో ఎన్ని చోట్ల బస్ షెల్టర్లు అవసరమని గుర్తించారు?

జవాబు: ముఖ్యంగా విజయవాడ సిటీలో పెరిగిన ప్రయాణికుల రద్దీ, వారి అవసరాల కనుగుణంగా పది చోట్ల నూతన బస్‌షెల్టర్లు అవసరమని గుర్తించడం, ఆ విషయాన్ని విజయవాడ నగరపాలక సంస్థకు సమాచారాన్ని అందజేయడం జరిగింది. వారు స్థలాన్ని కేటాయించి, బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

ప్రశ్న: ప్రయివేటు ట్రావెల్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: ఆర్టీసి బస్‌స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రయివేటు ట్రావెల్స్, ఇతర ప్రయివేటు వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ నగరంలోని పలు ట్రావెల్స్, ఇతర ప్రయివేటు వాహనాలు రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తుంటే...వాటిని నియంత్రణ చేయడానికి పలు చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నాం. ఆర్‌టిసి, డిటిసి, ట్రాఫిక్ పోలీసులు తదితర శాఖల అధికారులు సంయుక్తంగా ప్రయివేటు ట్రావెల్స్ తాకిడిని నిరోధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

పశు పోషకుల పరేషాన్!

పశువుల సంఖ్య తగ్గిపోతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో గేదెల సంఖ్య 2,79,570 ఉండగా ఈ ఏడాది 2,47,283 ఉంది. వాటి సంఖ్య ఏడాదిలో 11.55 శాతం 32,287 తగ్గిపోయింది. ఆవుల సంఖ్య 35,076 ఉండగా ఈ ఆర్థిక సంవత్సరంలో వాటి సంఖ్య 33,009గా ఉంది. 2067 తగ్గిపోయాయి. పౌల్ట్రీ కోళ్లసంఖ్య గతేడాది 55 లక్షల 53 వేల 105 ఉండగా ఈ ఏడాది 52 లక్షల 83 వేల 283 కు తగ్గాయి. ఒక్క ఏడాదిలో వీటి సంఖ్య 2,69,822 తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు పశువులు, కోళ్ల వ్యాధులకు అవసరమైన కనీస మందులను పశువైద్యశాలల ద్వారా ఉచితంగా అందించాలని పోషకులు కోరుతున్నారు.

పల్స్ పోలియో విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ, కలెక్టరేట్ (కృష్ణా)

ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు తదితర చోట్ల ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా మిగిలిపోయిన చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. విజయవాడ నగరంలోని చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద పోలియో బూత్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం రోటరీ నగర్, హెచ్‌బి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డీఐవో డా.శరత్‌బాబు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి పాల్గొన్నారు. మచిలీపట్నం నగరంలోని చిలకలపూడి శ్రీ పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో తన కుమారుడు సముద్రకు కలెక్టర్ డికె బాలాజీ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాలో 1,45,588 మంది చిన్నారులు ఉన్నారని, మొత్తం 1,153 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్, డిఐఓ డాక్టర్ ప్రేమ్‌చంద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డబ్ల్యూహెచ్‌ఓ ప్రతినిధి డాక్టర్ ఎం.అచ్యుత్, వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కొట్టే వెంకటరావు పాల్గొన్నారు.

టిడిపికి నూతన రథసారథులు

చైర్మన్‌గా ఎన్నికయ్యారు. తోట్లవల్లూరు మండలానికి చెందిన గురుమూర్తి 1985 నుంచి 87 వరకు ఉయ్యూరు పట్టణ తెలుగు విద్యార్థి విభాగం అధ్యక్షులుగా తర్వాత 1988-94 వరకు తెలుగుయువత తోట్లవల్లూరు మండల ప్రధానకార్యదర్శిగా, 1999 నుంచి 2002 వరకు టిడిపి తోట్లవల్లూరు మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 1995 నుంచి 2001 వరకు నార్త్ వల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులుగా 2001 నుంచి 2006 వరకు తోట్లవల్లూరు మండల పరిషత్ అధ్యక్షులుగా ఉన్నారు. వైసిపి హయాంలో మంత్రి లోకేష్‌ను అరెస్టు చేసి తోట్లవల్లూరు స్టేషన్‌కు తరలించినప్పుడు గురుమూర్తి లోకేష్‌కు అండగా నిలిచారు. టిడిపి గన్నవరం కార్యాలయంపై వైసిపి దాడికి వ్యతిరేకంగా గురుమూర్తి నిలబడ్డారు. ఈ క్రమంలోనే వైసిపి ప్రభుత్వం గురుమూర్తిపై కేసులు పెట్టి అరెస్టు చేసింది. 15 రోజులు రాజమండ్రి జైలులో ఉన్నారు. సుదీర్ఘకాలం పార్టీని వెన్నంటి ఉండటంతో పాటుగా సామాజిక సమీకరణలను ప్రామాణికంగా తీసుకుని గురుమూర్తికి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అధిష్టానం అప్పగించినట్లు తెలుస్తోంది.

జిల్లా పునర్విభజన తర్వాత మాజీ ఎంపి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ కృష్ణాజిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. కొనకళ్ల నాయకత్వంలో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జిల్లాలో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలోనే ఆయన సామాజిక వర్గానికి చెందిన గురుమూర్తిని జిల్లా అధ్యక్షులుగా అధిష్టానం నియమించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మచిలీపట్నం మండలం కానూరుకు చెందిన గోపు సత్యనారాయణ సైతం సుదీర్ఘకాలంగా పార్టీలో ఉన్నారు. టిడిపి రైతు విభాగం అధ్యక్షులుగా ఉన్నారు. 2014-19 మధ్య టిడిపి హయాంలో మచిలీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం : కలెక్టర్

ప్రజాశక్తి-గూడూరు: రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని, పాడి ఆవులతో పాలు అమ్మకాలు జరపడంతో పాటు గోమయం, గోమూత్రంతో కూడా వివిధ రకాల పూజా సామాగ్రిని తయారు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గూడూరు మండలంలోని పినగూడూరు లంకలో మేకపోతుల విజయరామ్ గురూజీ నేతృత్వంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. అక్కడ సోలార్ డ్రైయర్లపై ఆరబెట్టిన మునగాకు, గోమయంతో చేసిన దూప్‌స్టిక్స్, పిడకలు వగైరా పూజా సామాగ్రిని పరిశీలించారు. గోమయంతో తయారుచేసిన వస్తువులను జిల్లాలోని అన్ని దేవాలయాల్లో విక్రయించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్‌కు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుపాను తర్వాత పరిశీలిస్తే ప్రకతి సేద్యంతో పండించిన వరి మరలా నిలుచుని దిగుబడి బాగా వచ్చిందని, అదే రసాయనిక ఎరువులతో పండించి నేలకు వాలిన వరి అలాగే ఉండిపోయి కుళ్లిపోయి పంట నష్టం జరిగిందన్నారు. భూమికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం శ్రేయస్కరం కాదని, మానవుల ఆరోగ్యానికి హానికరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

శ్రామిక ఉత్సవాలు

జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శ్రామిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో పని గంటల పెంపు విషయంలో కూటమి ప్రభుత్వం కార్మికులతోగానీ కార్మిక సంఘాలతోగానీ చర్చించకుండా అమలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షులు టి.గజలక్ష్మి, ఎం.వి.రమణ, కార్యదర్శులు వై.సుబ్బారావు, ఎం.బాబురావు, ఎం.సోమేశ్వరరావు, టి.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు జి.వెంకటేశ్వరరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నగర నాయకులు బి.రమణ, రమాదేవి, చైతన్య ప్రజానాట్యమండలి కార్యదర్శి అప్పన్న, ఎస్.కె ఆశా, ఎస్.కె పీరు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో విజయవాడ

O.S.No. 987/2017

బిట్వీన్:
కె.హెచ్.ఎస్.ఎల్. దుర్గా,
కె.ఎల్.పి.సంతోషిన్
కె.కుసుమశ్రీ ...వాది/పిటీషనర్

మరియు

కె.ఆర్.వి.ఎస్.క్రిష్ణమూర్తి
... ప్రతివాది/రెస్పాండెంట్
మరియు ఇతరులు

ఒకటవ ప్రతివాది అడ్రస్సు:
D1: కె.ఆర్.వి.ఎస్.(Krishna Murthy) క్రిష్ణమూర్తి, సన్/ం. కుసుమ హారనాథ్, హిందూ, వయస్సు: 41 సం॥లు, డో.నెం.31-6-7, శ్రీసాయి నిలయం, ఆంధ్రా బ్యాంకు దగ్గర, గుణదల, విజయవాడ-520004.

పై నెంబరు O.S.No. 987/2017 దావాలో ఒకటవ నెంబరు ప్రతివాది హాజరు నిమిత్తం 31-12-2025వ తేదీన వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు వున్న యెడల ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరై, మీ అభ్యంతరాలు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేని యెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)
ఇట్లు
వై.పి. మహేష్, అడ్వకేట్, విజయవాడ.
ఫోన్: 7013052143, 9290144407
వాయిదా తేది: 31-12-2025

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.4780 of 2024

Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division
rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

AND

Smt.Vani Dasari **...Defendant.**
Smt.Vani Dasari W/O Dasari Bhaskara Rao Aged 51 Yrs Occ : Business [Cloth Business] Do No : 2-139, Gollagudem, Kankipadu Mandal Krishna Dist-521151-Andhra Pradesh
Cust Id : 10426069 Email Id :

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.4780 of 2024 on the file of Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1,72,375.12 pertaining to your credit card no. 4373-78XX-XXXX-8003. You are therefore directed to appear in person or through Advocate on 27.01.2026 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]

M.V.NAGARAJ.
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

నోటీసు

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు

ఐ.ఎ. 101/2024 ఇన్ ఓ.యస్. 138 / 2022

బిట్వీన్:
టు:
మన్నవ వెంకటేశ్వరరావు (డైడ్)
మన్నవ కోటేశ్వరి మరియు 2 వగైరాలు
...పిటీషనర్లు / వాదులు

మరియు

మన్నవ శేషగిరమ్మ మరియు 5 వగైరాలు
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

1వ రెస్పాండెంట్: మన్నవ శేషగిరమ్మ భర్త (లేటు) చంద్రశేఖరరావు అలియాస్ చంద్రశేఖర్
2వ రెస్పాండెంట్: మన్నవ నాగేశ్వరరావు తండ్రి (లేటు) చంద్రశేఖరరావు అలియాస్ చంద్రశేఖర్
1, 2 వారల నివాసం ఎండ్రాయి గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా
3వ రెస్పాండెంట్: బి.కస్తూరి భర్త వెంకటరావు, నివాసం హౌసింగ్ బోర్డు, విజయవాడ, కృష్ణా జిల్లా

పై నెంబరుగల ఐ.ఎ.లలో పిటీషనర్లు/వాదులు రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపై భాగపంపిణీ నిమిత్తం దావా వేసినందున, సదరు దావాలో 1వ పిటీషనర్ మరణించినందున వారి తరపున 2 నుండి 4 వారసులు అయినందున వారిని పిటీషనర్లు/వాదులుగా చేర్చుతూ ఐ.నెం.101/2024 పిటీషన్ దాఖలు చేసిన పిమ్మట, అందులో 1,2,6 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున, కాలయాపన చేయుచున్నందున, కోర్టువారు పేపరులో ప్రకటన చేయుట ద్వారా తెలియజేయమనగా ఇందుమూలముగా తెలియజేయుచున్నాను. పై కోర్టులో మీ హాజరు నిమిత్తం ది.31-12-2025వ తేదీ ఉ.10.30ని॥లకు స్వయముగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 31-12-2025
గుంటూరు,
తేది:20-12-2025

మన్నెం వెంకటేశ్వరరావు,
పిటీషనర్లు/వాదుల తరపు అడ్వకేటు,
సత్తెనపల్లి, సెల్: 9912570045.

చిన్నారులకు పోలియోచుక్కలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలు పల్స్ పోలియో శిబిరాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రామ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని పోలియో కేంద్రంలో చిన్నారులకు ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పోలియో చుక్కలు వేశారు. వైద్యశాల డైరెక్టర్ బచ్చు కష్ణకుమారి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, అన్నపురెడ్డి వెంకటేశ్వరమ్మ, వైద్యాధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక పీహెచ్సీలో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, మండల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్ చిన్నారులకు పల్స్ పోలియో ప్రారంభించారు. అలాగే డోకిపర్రు గ్రామ సర్పంచ్ గోసాల జ్యోతి, శివ బాబు, కొండలమ్మ గుడి వద్ద ఆలయ ఛైర్మన్ ఈడే.మోహన్, అయా గ్రామాల వద్ద ప్రజా ప్రతినిధులు అధికారులు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : కూచిపూడి రోటరీ క్లబ్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా కూచిపూడి బస్టాండ్ లో నిర్వహించిన పల్స్ పోలియోను కూచిపూడి ఎస్సై పి శిరీష ప్రారంభించారు. అలాగే మొవ్వ పిహెచ్సిలో వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి శిబిరాన్ని ప్రారంభించారు. కూచిపూడి బస్టాండ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ హనుమ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు బస్టాండ్ వద్ద, మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, సచివాలయాల వద్ద, గ్రామాలలో ప్రధాన కూడళ్ల వద్ద పోలియో చుక్కల మందు వేసినట్లు వైద్యాధికారిణి రాణి సంయుక్త తెలిపారు. కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : మండలంలోని కురుమద్దాలిలో నిర్వహించిన పల్స్ పోలియోలో మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కొండి పర్రు గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ నూకారపు వీరాంజనేయులు ప్రారంభించారు. **ప్రజాశక్తి-పమిడి ముక్కల** : పమిడిముక్కల మండలంలో 90 శాతం పోలియో చుక్కలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. మండలంలోని కపిలేశ్వరపురం, వీరంకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలియోచుక్కలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరులో గూడూరు మండలం డిసి ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి నాయుడు చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. టిడిపి, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ ఏ బేగ్, బాసంసెట్టి విజయ్,సిహెచ్ సి డైరెక్టర్ రాసంశెట్టి దుర్గారావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : మచిలీపట్నం మండలంలోని కానూరు గ్రామంలో కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ సబ్ సెంటర్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, గోపు వెంకటరమణ రమణ, మోపిదేవి కృష్ణ, బొమ్మిడి చిన్న ఏడుకొండలు, బోలిశెట్టి నాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి బస్టాండ్ వద్ద, కృత్తివెన్ను మండలం చిన్న పంద్రకా గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పోలియోచుక్కలు వేశారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : పిల్లలకి ఇచ్చే రెండు పోలియో చుక్కలు వారి భవితకు దిక్కులుగా మారుతా యని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎస్ వి శేషగిరిరావు అన్నారు. కడవకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఎంపీడీవో శేషగిరిరావు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : స్థానిక జార్జి కారనేషన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కేంద్రంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, పల్స్ పోలియో సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు, చిన్నారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : తాడిగడప మున్సిపాలిటీ పోరంకి ప్రైమరీ హెల్త్ సెంటర్లో చిన్నారులకు పోలియో చుక్కలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వేశారు. వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక హెూమియోపతి కళాశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కేంద్రా న్ని మునిసిపల్ కమిషనర్ మనోహర్ ప్రారంభించారు. రోటరీ క్లబ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో...

గుడ్లవల్లేరులో...

ఉయ్యూరులో...

రమేష్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీలో సెక్యూరిటీ విభాగంలో కానిస్టే బుల్‌గా పనిచేస్తున్న అన్నపురెడ్డి రమేష్ ఇటీవల మరణించడంతో. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఆర్టీసీ కాలనీలోని రమేష్ గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, బర్మా. శ్రీనివాసరావు, రేపల్లె ముసలయ్య, బప్పన రమణ, పున్నయ్య చౌదరి పాల్గొన్నారు.

అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జలవనుల శాఖ ఏఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు సంస్థాన కార్యక్రమం ఆదివారం పులిగడ్డలో జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రావు హాజరై వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉపాధి హామీ చట్టం పేరు తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-మొవ్వ : జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్పును వ్యతిరేకిస్తూ జీ రామ్ జీ పేరును తొలగించి 2005 చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని కోరుతూ మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బిల్లు (197) కాపీలను దగ్ధం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, ఉపాధి హామీ కార్మికులు దాసి నాగలక్ష్మి, శిఖా రజిని, చేబ్రోలు అనూష, దోమతోటి మేరీ, చేబ్రోలు రాణి, గుజ్జుల వెంకటలక్ష్మి, చేబ్రోలు సుబ్బమ్మ పాల్గొన్నారు.

కోకిలాంబ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రముఖ సంఘ సేవకురాలు, గీతామాతగా పేరుగాంచిన గుత్తికొండ కోకిలాంబ పేద వర్గాలకు అందించిన సేవలు అనిర్వచనీ యమని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో ఆమె కన్నుమూయగా, ఆదివారం మండల పరిధిలోని చినకళ్లేపల్లి గ్రామంలో ఆమె సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కోకిలాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూకష్టాల్లో ఉన్న పేదలకు సహాయం చేయడంలో ఆమె ఎప్పుడూ ముందుండేవారని, ఆమె మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, సంఘ సేవకురాలు కరేడ్ల సుశీల, గ్రామ సర్పంచ్ గుత్తికొండ రామారావు, టీడీపీ మండల నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

కొండలమ్మ దేవస్థానంలో యాత్రికుల సందడి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానవంలో ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారు. అమ్మవారిని సుమారు 10 వేల మంది యాత్రికులు దర్శించు కోగా అత్యధిక స్థాయిలో యాత్రికులు అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానికి విచ్చేసిన యాత్రికులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అజ్మీర్‌కు ప్రత్యేక రైలు ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నుండి అజ్మీర్‌కు వెళ్లే ప్రత్యేక రైలును ఆదివారం ఏపీఎస్ ఆర్‌టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుండి ప్రారంభించారు. ఈ సంవత్సరం అజ్మీర్ యాత్ర కార్యక్రమంలో భాగంగా రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగే ఖాజా మొయినుద్దీన్ చిష్టీ దర్గా ఉరుసు మహెూత్సవానికి మచిలీపట్నం నుండి ముస్లిం సోదరులు బయలు దేరి వెళ్ళారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులకు చందర్ అందించారు. తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ కొనకళ్ల జగన్నాథరావు,జనసేన నాయకులు మాదివాడ రాము, మంత్రి కొల్లు రవీంద్ర కుమారుడు కొల్లు పునీత్ ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

పోరంకిలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-కంకిపాడు : డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పోరంకిలోని సిఐటియు కార్యాలయంలో మండల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు మండల నాయకురాలు సరళ అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నర్సింహారావు పాల్గొని మాట్లా డుతూ విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలు అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి అమలు చేయడం ద్వారా కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలోని కష్టజీవులకు ఎంతో ప్రయోజన కరంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని మార్చడం ద్వారా పేదలకు మరింత నష్టం చేయాలని చూస్తుందన్నారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరగనున్న కార్మిక మహాప్రదర్శన బహిరంగ సభలకు వేలాదిగా తరలిరావాలని కోరారు. సిఐటియు మండల నాయకులు ఖాసిం, ప్రజా సంఘాల నాయకులు పాతాళ లక్ష్మి, లక్ష్మీనారా యణ, సోమశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : విశాఖపట్నంలో జరిగే సిఐటి యు అఖిలభారత మహాసభలను 18వ మహాసభలు జయప్రదం చేయాలని మోపిదేవిలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఉప్పల నాగ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి చిరువెల్ల రాజశేఖర్, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్లా, ఆటో కార్మికులు ఆరేపల్లి పరమేశ్వరరావు, గొరిపర్తి వెంకటేశ్వరరావు, జిడ్డు శ్రీనివాసరావు, పావులూరు నాగేశ్వరరావు, యాన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరులోని మార్క్సిస్ట్ భవనం వద్ద ఆదివారం విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభను జయప్రదం చేయలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా మాట్లాడారు. సిఐటియు మోపిదేవి మండల కార్యదర్శి రాజశేఖర్ ప్రజాసంఘాల నాయకులు పోలాబత్తిన మోహన్రావు, ఆవుల బసవయ్య, కొప్పనాతి తాతయ్య, సిహెచ్ దీవెనమ్మ, బి.విక్టోరియా సిహెచ్ వెంకటేశ్వరరావు, బాలగోపాల కష్ణంరాజు, వి.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో...

అనారోగ్యంతో ఆటో కార్మికుడు మృతి

ప్రజాశక్తి-పామర్రు: మండల పరిధిలోని కొండాయపాలెంకు చెందిన ఆటో కార్మికుడు ఇంకేటి సురేష్ (40) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతిపట్ల పామర్రు స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొడమంచిలి ప్రసాద్, యూనియన్ సభ్యులు అరుగు నాగరాజు,లక్ష్మణ్ రావు, ఏడుకొండలు, చెన్నకేశవుల వేణుగోపాల్ తదితర సభ్యులు సురేష్ కుటుంబ సభ్యులకు తమ సంతాపం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యను కాపాడాలి : యుటిఎఫ్

- ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పని సరిగా టెట్ రాయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన తిరువూరు మండలం లక్ష్మీపురం మను గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి విద్యాహక్కు చట్టం 2009 యాక్టు క్లాజ్ 23(2) సవరణ చేసి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ప్రభుత్వాలు మారినా పాలకుల పని తీరులో మార్పు లేదని, విద్యారంగాన్ని ప్రపంచ బ్యాంక్‌కు తాకట్టు పెడుతున్నారని, ఇందులో భాగంగానే పాఠశాలలను కుదింపు చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది ప్రజలతో మమేకమైతేనే ప్రభుత్వ పాఠశాలలు నిలబడతాయని, దీనిని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకోవాలని సూచించారు. ఒక వైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామనే, మరోవైపు ప్రభుత్వం నుంచి న్యాయ బద్ధంగా రావాల్సిన బకాయిల కోసం పోరాడాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నూతన సంవత్సరానికి కనీసం రెండు డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిషనర్‌ను నియమించి 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య గత సంవత్సరం నుంచి నేటి వరకు జరిగిన ఉద్యమ కార్యకలాపాల వివరాలను నివేదిక రూపంలో ప్రవేశపెట్టారు. ముందుగా యుటిఎఫ్ పతాకాన్ని మచ్చా శ్రీనివాస్ ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని యుటిఎఫ్ జిల్లా కె.శ్రీనివాసరావు, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని పూర్వ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శీనయ్య లు ఆవిష్కరించారు.

నూతన కమిటీ ఎన్నిక : ఈ సమావేశంలో నూతన కమిటీని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్యలు తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా గౌరవాధ్యక్షుడుగా మహేశ్వర వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులుగా ఎం.కృష్ణయ్య, సహాధ్యక్షురాలుగా పి.భవాని, కోశాధికారిగా కె.గంగరాజు, కార్యదర్శులుగా బిసి హెచ్ సూర్యనారాయణ, బి.రెడ్ స్టార్ ఎం.లలితశ్రీ, బి.రమణయ్య, షేక్ ఫైమర్ సాహెబ్, ఎన్.ముత్తయ్య, కె.నాగేశ్వరరావు, జె.గంగరాజు, పి.రామారావు ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా ఏ.సుందరయ్య, కె.శ్రీనివాసరావు, పి.లీల, జె.సుధానంద్, ఎన్.వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఏ.అనంత్ కుమార్, సభ్యులుగా ఏ.భరత్, ఎల్ చంటి, అబ్దుల్ హబీబ్ , పి.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా సుభాషిణి వ్యవహరించారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డివి కృష్ణ, యుటిఎఫ్ మాజీ నాయకులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వత్సవాయి గ్రామంలోని వాసవి కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ మండల నూతన కమిటీలు, అనుబంధ విభాగాలు త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తన్నీరు నాగేశ్వరరావు దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ఐక్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పశువుల షెడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించనున్న యానిమల్ షెడ్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ శంకుస్థాపనలో నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు రైతులు, గ్రామస్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు, టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 51వ డివిజన్లో రాజగిరి వారి వీధి కొండపైన రూ.10 లక్షలతో సైడ్ డ్రెయిన్, మెట్ల నిర్మాణ పనులు, మరమ్మతులకు భూమి పూజ నిర్వహించినట్లు డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తెలిపారు. ఆధ్వర్యంలో మెట్లు సైడ్ కాలువ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మరుపిళ్ళ.రాజేష్ స్థానికులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కుంచం దుర్గారావు, కూటమి నాయకులు కార్యకర్తలు వి.ఎం.సి ఇంజనీరింగ్ అధికారులు సచివాలయం సెక్రటరీలు స్థానికులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యాసంస్థల 40వ వార్షికోత్సవం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో కాకతీయ విద్యాసంస్థల 40వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నందిగామ ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, మాజీ ఎంఎల్సి ఎ.ఎస్.రామక ష్ణలు వేర్వేరుగా పాల్గొని కాకతీయ అపోలో పాఠశాలల ప్రగతిని, విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం విద్యాసంస్థల్లో సుదీర్ఘకాలం పని చేస్తున్న సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్లు కాపా కార్తికేయ పాల్గొన్నారు.

ఎయిర్ ఫోర్స్‌లో కెవిఆర్ విద్యార్థికి ఉద్యోగం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కెవిఆర్ కళాశాలలో 2020- 23 విద్యా సంవత్సరంలో బీఎస్సీ ఎంపీసీ పూర్తి చేసిన అయితబోయిన ఆకాంక్ష్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఫ్లయింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సంపాదించాడు. కళాశాల ఎన్సిసి విభాగంలో సి సర్టిఫికెట్ సాధించడం వల్ల ఉద్యోగాన్ని సంపాదించానని ఆకాంక్ష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎంఎంవిఎ స్వామి ఆకాంక్ష్ ను అభినందించారు.

సిసి కెమెరాలతో నేరాలకు చెక్ : సిఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సిసి కెమెరాల ఏర్పాటుతో 50 శాతం నేరాలకు చెక్ పెట్టవచ్చని సిఐ పి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మిస్సింగ్, యాక్సిడెంట్లను సిసి కెమెరాలతో గంటల వ్యవధిలో నేరాలను ఛేదించడం జరిగిందని సిఐ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు. అదే విధంగా జగ్గయ్యపేట ప్రాంతం రాష్ట్ర సరిహద్దు అవ్వడంతో మర్డర్ కేసులో కూడా చనిపోయిన వారిని, చంపబడిన వారిని నిఘా నేత్రాలు వల్ల వెంటనే గుర్తించి కేసు నమోదు చేసి, వారిని అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. సిసి కెమెరాలే నేరగాలను పట్టిస్తుందని, నేరగాలకు తస్మాత్ జాగ్రత్త అని సిఐ హెచ్చరించారు.

విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-విజయవాడ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను శరవేగంగా అమలు చేస్తుందన్నారు. డిస్కంలు ప్రైవేటీకరించే విధంగా విద్యుత్ సవరణ ముసాయిదా బిల్లు 2025ను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్.రాజు, వి.సత్యన్నారాయణ, జాకీర్ హుస్సేన్, డి.వెంకటేశ్వరరావు, పెంచల ప్రసాద్, వీరాంజనేయులు, నాయబ్ రసూల్, శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు

వైభవంగా సద్గురు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సద్గురు శ్రీ శివానందమూర్తి భగవానుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బలుసుపాడులోని శ్రీ గురుధాం ధర్మక్షేత్రంలో ఆదివారం శ్రీ శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డు పురస్కారాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శివశ్రీ గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ సికె నాయుడు, విజయవాడ ఆర్కే ఆసుపత్రికి చెందిన ఆర్.ఈశ్వర్, జగ్గయ్యపేట శ్రీరామ హాస్పిటల్‌కి చెందిన డాక్టర్ బి యోగిరాంలకు జరిగిన సేవా పురస్కార కార్యక్రమంలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో జరిగే సేవా కార్యక్రమాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. సిరివెన్నెల కవితా గానం సిడి ఆవిష్కరణ : పాటలు రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన కవితలను గానంగా స్వరపరిచిన సిడిని జన్మదినోత్సవ సభలో ఆవిష్కరించారు. సిరివెన్నెల తనయుడు యోగేశ్వర్ స్వయంగా స్వరపరిచి గానం చేసిన ఈ సిడి ఆవిష్కరణలో సిరివెన్నెల సతీమణి పద్మావతి పురస్కారాన్ని అందుకున్నారు.

అనురాధ, చిట్టిబాబుకు అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన గద్దె అనురాధ, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబులకు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి పట్ల అంకితభావం, ప్రజాసేవలో అనుభవం కలిగిన గద్దె అనురాధ, చెన్నుబోయిన చిట్టిబాబు నియామకం ఎన్టీఆర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయటానికి దోహదపడుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

యువతను గణితం వైపు ప్రోత్సహించటమే లక్ష్యం

విజయవాడ : గణిత విద్యను ప్రోత్సహించడం, మ్యాథ్స్‌లో సేవలందించిన వారికి ప్రశంసలు అందించడం, భయపడే వారికి.. గణితం ఎంత సులువో చెప్పేందుకు జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నామని ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజేటి సతీష్ కుమార్ అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్‌వి బీఈడీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజేటి.సతీష్ కుమార్ మాట్లాడుతూ భారతీయ గణితశాస్త్రజ్ఞుడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుంచి మ్యాథ్స్‌పై ఆసక్తి పెంచుకుని నంబర్ థియరీ, ఇన్ఫినిటీ సిరీస్, మోడ్యూలర్ ఫామ్స్, ఫ్రాక్షన్స్‌పై గణనీయమైన కృషి చేశారని వివరించారు. ఎస్ఆర్ఎస్‌వి బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆకెళ్ళ సూర్య కనకదుర్గ మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో గణిత ల్యాబ్‌లు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు నిర్వహిస్తూ విద్యార్థులు గణిత అంశాలపై సజనాత్మకంగా తయారయ్యేలా తీర్చిదిద్దుతున్నామన్నారు.

టివిఎస్ ఆర్బిటర్ బైక్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రెండు, మూడు చక్రాల వాహనాల విభాగాలలో అగ్రగామిగా ఉన్న టివిఎస్ మోటార్ కంపెనీ తన కొత్త ఎలక్ట్రిక్ ఆఫర్ టివిఎస్ ఆర్బిటర్‌ను ప్రారంభించినట్టు కంపెనీ బిజినెస్ హెడ్ అనిరుద్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రోజువారీ ప్రయాణాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన టివిఎస్ ఆర్బిటర్ 158 కి.మీ ఐడిసి పరిధి, క్రూయిజ్ కంట్రోల్, 34-లీటర్ బూట్ స్పేస్, హిల్ హోల్డ్ అసిస్ట్, అధునాతన కనెక్ట్ చేయబడిన ఫీచర్‌ల వంటి అనేక సెగ్మెంట్-ఫస్ట్ లక్షణాలను కలిగి ఉందన్నారు. తొలిసారిగా 14" ఫ్రంట్ వీల్‌తో, స్కూటర్ సాటిలేని సౌకర్యం, సౌలభ్యం పనితీరును కలిగి ఉందని తెలిపారు. కనెక్టెడ్ మొబైల్ యాప్, వైజర్‌తో కూడిన ఫ్రంట్, ఎల్ఈడీ లాంప్, కాల్ డిస్‌ప్లేతో కూడిన కలర్ ఎల్‌సిడి క్లస్టర్ వంటి అధునాతన ఫీచర్లతో టీవీఎస్ ఆర్బిటర్ నిండి ఉందని పేర్కొన్నారు.

ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలి : ఎంపిపి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీలతో సొంత వనరుల ఆదాయాల మెరుగుదలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలని ఎంపీపీ మార్పూరు గాంధీ అన్నారు. ఎంపీడీవో జి శ్రీను మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సొంత వనరుల ఆదాయాలను పెంపొందించేందుకు అవసరమైన విధానాలు, అమలు పద్ధతులు పర్యవేక్షణపై కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, ఏవో సిద్ధారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సువర్ణ రాజు, తదితరులుపాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ బలోపేతం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్.సి.వి.ఇ.టి.)తో ఒప్పందం కుదుర్చుకుందని సంస్థ చీఫ్ కార్పొరేట్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేసే మానవ వనరుల కోసం జాతీయంగా గుర్తింపు పొందిన, పరిశ్రమ ఆధ్వర్యంలోని నైపుణ్య మార్గాలను రూపొందించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి

- పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్
- యుటిఎఫ్ కృష్ణాజిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ 51వ నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం బంటుమిల్లిలోని సి కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. జాతీయ పతాకాన్ని సీనియర్ కార్యకర్త కే కాంతయ్య, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ కార్యకర్త అనుమకొండ వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త కే సూర్యప్రకాష్ రావు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్కరణలు ఫలితంగా నేటి విద్యావిధానంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నానాటికి దిగజారుతోందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రైవేటీకరణకు దారి తీస్తున్నాయని విమర్శించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ అలు పెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. ఉద్యోగ ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. జిల్లా అధ్యక్షులు శ్రీ ఎండి షౌకత్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి పి వరప్రసాద్ ఆర్థిక నివేదికను, మహిళా సహాధ్యక్షురాలు జే ఝాన్సీ మహిళా నివేదికను, కుటుంబ సంక్షేమ పథకం నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు జే లెనిన్ బాబు, ఆడిట్ నివేదికను జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి శివకోటేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక నివేదికను జిల్లా కార్యదర్శి టి. సీతారామయ్య ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం ఆ నివేదికలను ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా సబ్ కమిటీ ప్రవేశపెట్టిన తీర్మానాలు సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి ఎస్ ఎల్ ఎన్ మల్లేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం కృష్ణా జిల్లా శాఖ 2025-26 సంవత్సరంనకు సంబంధించి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణాజిల్లా శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎండి షౌకత్ హుస్సేన్, వి కనకారావు తిరిగి ఎన్నికయ్యారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు కెఏ ఉమామహేశ్వరరావు, ఎస్టి మనోహర్ కుమార్, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల విద్యాశాఖ అధికారులు, వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

24న ఉయ్యూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 24 బుధవారం ఉయ్యూరు బస్టాండ్ సమీపంలోని శ్రీలంక కాలనీలోని న్యాక్ ట్రైనింగ్ సెంటర్ నందు జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్, పేటిఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిప్లొ మా, డిగ్రీ, పీజీ, ఫార్మసి పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 7981368429 , 8885159008 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : 23వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర సీనియర్ టిడిపి నాయకులు కొనకల్ల జగన్నాధ రావు, జిల్లా జనసేన పార్టీ నాయకులు మాదివాడ రాము టిడిపి నాయకులతో కలిసి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ జగన్నాథరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడమే అని, కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించేందుకు వారధిగా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు పునీత్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రకృతి వైపరిత్యాలు సంభవించిన సమయాల్లో బాధితులకు అండగా నిలుస్తున్న సంస్థ ఐవీఎం అని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ కార్యాలయంలో ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలి వెంకట్రావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో ఐవిఎం సేవలు అభినందనీయమన్నారు. సురేష్ - రోజా దంపతులు ఐవిఎం ద్వారా చదువుకునే పేద విద్యార్థులకు సహకారం అందిస్తూ నేటి వరకు వేలాది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సీఐ కే.ఈశ్వరరావు, నాయకులు హనుమానుల బెనర్జీ పాల్గొ న్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం బ్లూబ్స్, ప్రైమరీ, హైస్కూల్ శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావులు కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ నాటికలు, నృత్యాలు, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** బందరులో కోనేరు సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో సినీ గాయని కల్పన పాల్గొ న్నారు. కల్పన ఆలపించిన గీతాలు అలరించాయి.

చల్లపల్లి ఐవీఎంలో...

గుడివాడలోని విద్యావికాస్‌లో...

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్, తదితరులు

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఈ వేడుకలకు సంబంధించిన గోడపత్రికలను (పోస్టర్లను) అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ 30వ తేదీన నిర్వహించే ప్రత్యేక పూజా విశేషాలను వెల్లడించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, విష్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, నవగ్రహ ఆరాధన, స్వామి, అమ్మవార్లకు సహస్రనా మార్చనలు జరుగుతాయన్నారు. ఉదయం 10:00 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆస్థాన పూజ నిర్వహిస్తారని, ఉదయం 11:16 గంటలకు స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమి స్తారన్నారు. అనంతరం గరుడ వాహనంపై స్వామివారి గ్రామో త్సవం, రాత్రి 8 గంటలకు రాజాధిరాజ వాహనంపై గ్రామోత్సవం, అర్జిత సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

104 సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-మొవ్వ: 104 సిబ్బంది ఆదివారం పోలియో కేంద్రాల వద్ద నిరసన తెలియజేశారు. దీనిలో భాగంగానే మొవ్వ 104 వాహనం మొవ్వ మండల డ్రైవర్ బి రవీంద్ర, డీఈవో ఏ శివ లీల,,104 ఘంటసాల మండల డ్రైవర్ ఆకులు శ్రీనివాసరావు పెదపూడి సబ్ సెంటర్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రం వద్ద తమ డిమాండ్లతో కూడిన మెమోరాండంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ పాత వేతనాలతో పాటు సెలవులు కొనసాగించాలని, భవ్య యాజ మాన్యం వేధింపులు మానాలని, బఫర్ స్టాఫ్ ను కొనసాగించాలని, డిఇఓ లకు 18500 రూపాయల జీతాన్ని ఇవ్వాలనే తదితర డిమాండ్లను వెల్లడించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానం పథకానికి పలువురు విరాళం ఆదివారం అందించారు. విజయ వాడకు చెందిన ముదునూరు నాగలక్ష్మి రూ.1,00,001, మదునూరు రాజరాజేశ్వరి దేవస్థానం అభివద్ధి పనులు నిమిత్తం 41,550 రూపాయలు చెక్కు రూపంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్యని ర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

నూతన టేకురథం తయారీ పనులు ప్రారంభం : మోపిదేవి పుణ్యక్షేత్రంలో కాటేజీలు, మరిన్ని గదుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ తెలిపారు. ఆదివారం మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నూతన టేకురథం తయారీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రముఖ సినీ నిర్మాత, దాత అట్లూరి నారాయణరావు దాదాపు రూ.కోటికి పైగా వ్యయంతో నూతన టేకు రథం తయారు చేయించటం ముదావహం అన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్టార్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. స్టార్ కాలేజ్, సన్ స్టార్ స్కూల్, శ్రీ పబ్లిషర్స్ స్టాఫ్ స్టార్ విద్యార్థుల పేరెంట్స్ అనేక మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసారు. రక్త దానం అనేది ప్రతీ ఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యత గా వక్తలు పేర్కొన్నారు. రక్త దానం చేసిన 40 మంది పైగా దాతలను ముఖ్య అతిధుల చేతుల మీదుగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ కోనా రాంజీ ,మానవత స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు, స్టార్ విద్యా సంస్థల అధినేత మెంటార్ పి శ్రీరామ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ,స్టార్ విద్యా సంస్థల డైరెక్టర్ అయ్యప్ప స్వామి, గొర్రెపాటి గోపీచంద్ , మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు జి కిషోర్ , రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉద్యోగ, కార్మికుల సమస్యల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నశించాలని సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం ఉయ్యూరు స్థానిక శ్రామిక భవనంలో ఉయ్యూరు సిఐటియు, ప్రజా సంఘాల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న 44 చట్టాల్ని సవరించి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చారని, 4 లేబర్ కోడ్ల ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రేయస్సు కోరెందుకు ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కారానికై డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటిని ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని ఉందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె ఇస్మాయిల్, మండల కన్వీనర్ బి రాజేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి, మధ్యాహ్నం భోజనం పథకం మండల నాయకురాలు జి జెస్సికల, స్కూలు ఆయా నాయకురాలు తులసమ్మ కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాంబాబు, సిహెచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని వేటపాలెం గ్రామంలో గల హెూసన్నా గాస్పెల్ మినిస్ట్రీస్ ప్రార్ధన మందిరంలో 60 కుటుంబాలకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగం రవి ఆర్థిక సౌజన్యంతో దుప్పట్ల పంపిణీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొని సంఘస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కోట ప్రసాద్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలిగా పటాపంచల భవానీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షురాలిగా రెడ్డిగూడెం మండలానికి చెందిన పటపంచల భవానీ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన 4వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా సహాధ్యక్షురాలుగా ఆమెను ఎంపిక చేశారు. 2007 నుండి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో సభ్యురాలుగా ఇబ్రహీంపట్నం మండలంలో భవానీ చురుకుగా పనిచేశారు. అనంతరం ఏ. కొండూరు మండలం సహా సహాధ్యక్షురాలుగా, రెడ్డిగూడెం మండల అధ్యక్షురాలిగా, జిల్లా సహాయకార్యదర్శిగా, ఉపాధ్యాయ సమస్యలపై చురుకుగా పనిచేశారు. తిరువూరులో జరిగిన జిల్లా నాలుగవ కౌన్సిల్లో సహాధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

పెద్దవరం పంచాయతీ విభజనపై గ్రామసభ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం పెద్దవరం పంచాయతీ విభజనపై ఆదివారం ప్రభుత్వాధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పెద్దవరం పంచాయతీ పరిధిలోని చెరువుకొమ్ముపాలెం, కొత్త బెల్లం కొండవారిపాలెం గ్రామాలను విడదీసి, వేర్వేరు పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మెజారిటీ ప్రజలు కోరారు. విభజనకు అనుకూలంగా 314 మంది సంతకాలు చేశారు. కేవలం నలుగురు మాత్రమే వ్యతిరేక సంతకాలు చేసినట్లు సమాచారం. జిల్లా అధికారులు, మండల అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

చివరి భూముల వరకు సాగు నీరు

ప్రజాశక్తి- నందిగామ : కంచల మేజరు కాలువ ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందిస్తామని ఎన్ఎస్పి ఇఇ కిశోర్ బాబు హామీ ఇచ్చారు. ఎన్నెస్పీ డీసీ చైర్మన్ ఆర్.చంద్రశేఖర్ కలిసి అంబారుపేట, ఐతవరం గ్రామాల వద్ద కంచల మేజరు కాలువలో నీటి సరఫరాను ఇఇ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు అధిక వర్షాలకు పత్తి పంటను కోల్పోవడంతో మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తున్నామని చెప్పారు. ఆయకట్టుకు మూడు రోజులు సాగునీరు విడుదల చేయాలని కోరారు. రైతులతో మాట్లాడిన ఇఇ కాలువకు సాగునీరు సరఫరా చేస్తామని, కాలువల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్ఎస్పి డిఇఇ శశికుమారి, చందాపురం, పాతకంచల నీటి సంఘాల అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, డీసీ అధ్యక్షుడు రాటకొండ చంద్రశేఖర్, నీటి సంఘ అధ్యక్షుడు మన్నెం శ్రీనివాసరావు, డీఈ శశికుమారి, ఎఇఇలు నాగరాజు, అనిల్, లీలాకుమారి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం ఉందని, అధికారులు స్పందించి డ్రైనేజీల్లో పూడిక తీయడం, నూతనంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కమిటీ తీర్మానించింది.

ఆదివారం సిపిఎం మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల కార్యాలయంలో చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం ఉందనీ, ముఖ్యంగా ప్రధాన వీధుల్లో డ్రైనేజీ పొర్లి మురుగు నీరు రోడ్లు పైకి వచ్చి రోడ్లు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని మండల కమిటీ తీర్మానించింది.

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: పర్యాటక కేంద్రం గా ప్రసిద్ధి చెందిన కొండపల్లి ఖిల్లా రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పర్యాటకులతో కిక్కిరిసిన కొండపల్లి ఖిల్లా లో ఆదివారం మధ్యాహ్నం సమయంలో అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి చెట్టుని ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్లు ప్రమాదానికి అతి వేగమే కారణం అని పర్యాటకులు తెలిపారు.ఎవరికీ ఏమి కాకపోవడం తో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మలుపు వద్ద ఢీ కొన్న కారు ను క్రేన్ సహాయంతో తరలించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో డ్రైవ్

విజయవాడ :ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టిన శిశువుల నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. విజయవాడ 46వ డివిజన్ కేఎల్ రావు నగర్‌లో పోలియో కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. **పెనుగంచిప్రోలు :**పెనుగంచిప్రోలు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారంఉదయం పోలియో చుక్కల కార్యక్రమాన్ని డాక్టర్ నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతారాం , సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విజయవాడ సిటీ : వించిపేట ఏరియాలోని అంగన్వాడీ కేంద్రంలో సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు చిన్నారులకు చుక్కల మందు వేశారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యాధరపురం చెరువు సెంటర్

నందిగామలో..

చిన్నారికి చుక్కల మందు వేస్తున్న మేయర్

మర్రిచెట్టు పల్స్ పోలియో కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరం రత్నకుమారి దుర్గారావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఐదేళ్ల లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 38వ డివిజన్ పరిధిలోని 119 సచివాలయం తాజ్ మజీద్ వీధి లోని అంగన్వాడి కేంద్రం, 194 సచివాలయం కెకె స్ట్రీట్‌లోని రామాలయంలో పల్స్ పోలియో కేంద్ర వద్ద డివిజన్ కార్పొరేటర్ షేక్ రహంతునిస్సా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

మైలవరం : మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటుకబట్టీలు, ఆర్టీసీ బస్టాండ్‌లో మొబైల్ టీములను ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేశారు. **నందిగామ :** నందిగామ పట్టణం 16వ వార్డు బీసీ న్యూ కాలనీ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కల కేంద్రాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల :కంచికచర్లలో ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమాన్ని బీఎస్పీ ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ ప్రారంభించారు. కంచికచర్ల, పెండ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేశారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని మిట్టగూడెంలో గల ఎంపీపీ పాఠశాలలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

విజయవాడ 44వ డివిజన్‌లో..

జగ్గయ్యపేటలో..

నేత్రదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిని మాటల రచయిత బొమ్మిన వెంకటరమణ మాతృమూర్తి బొమ్మిన దమయంతి శనివారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆమె నేత్రాలను దానం చేశారు. శనివారం రాత్రి కరుణ ఐ బ్యాంక్ వారు వచ్చి కార్నియ తీసుకున్నారనీ, డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌లో కళ్లు లేని వారికి అందజేస్తారని వెంకటరమణ తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. రాజు ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా, శాంతి-భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి ఏవైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : బాపట్ల వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం (రావెప్) కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గరికపాడు కేవీకే పరిధిలోని, అనిగండ్లపాడు గ్రామంలో ఆరుగురు విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. విద్యార్థులు పంట పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణపై సూచనలు అందిస్తున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల్లో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు.

జగన్ జన్మదిన వేడుకలు

విజయవాడ : వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నగరంలో ఘనంగా జరిగాయి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో వైసిపి కార్పొరేటర్లు, ఆపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా డివిజన్లలో కేక్ కట్ చేసి, జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు బట్టలు పంపిణీ, అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 22వ డివిజన్‌లో స్థానికకార్పొరేటర్, వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ తాటిపర్తి కొండారెడ్డి నేతృత్వంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, పార్టీ శ్రేణులతో వైఎస్ఆర్ విగ్రహం సెంటర్‌లో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. 500 మందికి చీరలు పంపిణీ చేశారు. 15వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గా నేతృత్వంలో జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. **రెడ్డిగూడెం :**జగన్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కేట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. పలుచోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. రెడ్డిగూడెం మండలంలో మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ పర్యటించి గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. రాఘవాపురం గొల్లగూడెం లో పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేశారు. **కంచికచర్ల :**కంచికర్లలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో వైయస్ విగ్రహం వద్ద పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు కట్ చేశారు. ఈ సందర్భంగా 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **మైలవరం :** మైలవరంలోని స్థానిక అనిమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, ప్రవాస భారతీయులు లక్కిరెడ్డి హనిమిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేశారు. **విజయవాడ సిటీ :** స్థానిక 54 డివిజన్లో వైసిపి నాయకులు షేక్ హసన్ భాషా (భాషి) ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆదివారం పంజా సెంటర్ సమీపంలోని బాషి హలీమ్ సెంటర్ ఏరియాలో జరిగిన జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో వైసిపి పశ్చిమ ఇన్చార్జి వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైయస్సార్సీపి గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి, బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రంగు బజార్లలో ఉన్న వద్ధాశ్రమంలో వద్ధులకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. **నందిగామ :** నందిగామ గాంధీ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి జగన్ ప్రజల మనసులు గెలిచారని వారు కొనియాడారు. **పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూర్ గాంధీ, బత్తుల రామారావు, ఏలూరి శివాజీ, పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామి దాసు కేక్ కట్ చేశారు. మల్లెల, మునకుళ్ళ, వావిలాల, కోకిలంపాడు, చౌటపల్లి, గానుగుపాడు, జి.కొత్తూరు, కాకర్ల, ఎర్రమాడు తదితరు గ్రామాల్లో వైసీపీ కార్యక ర్తలు జగన్ పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. **వత్సవాయి :** వత్సవాలు, మక్కపేట, ఖమ్మంపాడు, మంగోల్లులో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

కేక్ కట్ చేస్తున్న పోతిన వెంకట మహేష్

విజయవాడలో కేక్ కట్ చేస్తున్న దేవినేని అవినాష్

తిరువూరులో..

పలుచోట్ల వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మొవ్వ : పామర్రు మాజీ శాసనసభ్యులు, కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మొవ్వ మండలం నిడుమోలు, కూచిపూడి సెంటర్లలో కేక్ కట్ చేశారు. జడ్పిటిసి రాజులపాటి పార్వతి, పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు రాజులపాటి మురళి, కొండవీటి అమర బాలేశ్వరరావు, చిమటా రాఘవేంద్రరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి ప్రధాన సెంటర్‌లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు కట్ చేశారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** మండలంలోని తెలుగురావుపాలెం, గోగినేనిపాలెం, తాడేపల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, సింహాద్రి రమేష్ బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు పడమట వీర కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీలు తుమ్మల మురళీ కష్ణ, చింతలపూడి లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, యూత్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్దకు వెళ్లి వైద్యశాలలోని రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతి దేవి, పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం కేక్ కట్ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఎలకుర్రు, కొరిమెర్ల, కనుమూరు,కురుమద్దాలి గ్రామాలలోని వైయస్సార్ విగ్రహాల వద్ద ఆయా గ్రామ పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పామర్రు వంతెన దగ్గరఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు,ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు,వైసీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక మెయిన్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే వడ్లమన్నాడు గ్రామంలో జరిగిన వేడుకల్లో యువజన విభాగం అధ్యక్షుడు గుదే రవి, క జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల బాబు రాజేంద్ర ప్రసాద్, కోటప్రోలు నాగు, జాన్ లింగం బెన్నీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడి ముక్కల మండలంలోని మంటాడ, కృష్ణాపురం, పమిడిముక్కల గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎలమంచిలి గణేష్, కంభం రాంబాబు, గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, కోలవెన్ను పద్మ, కొడాలి ఏసు పాదం, కనుమూరు వెంకటేశ్వరరావు, పాతూరు చంద్రపాల్, పెనుముచ్చ రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నాగాయలంక :** నాగాయలంకలో మండల పార్టీ కన్వీనర్ భోగాది శేషగిరిరావు, జిల్లా బూత్ కమిటీ ఇన్చార్జి మద్ది వెంకటనారాయణ(చిన్నారి) కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు తోట సాయిబాబు, గ్రామ సర్పంచులు తోట కృష్ణయ్య, బెల్లంకొండ శ్రీనివాసరావు, కైతేపల్లి చంటి, చోడిశెట్టి మాణిక్యాలరావు, బండ్రెడ్డి శ్రీనివాసరావుపాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో వైకాపా నాయకులు కేక్ కట్ చేశారు. వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు పాలేటి చంటి పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

పమిడిముక్కలలలో..

బౌద్ధ స్థూపం, మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : చారిత్రక ప్రసిద్ధి గాంచిన ఘంటసాల గ్రామంలోని బౌద్ధ అవశేషాలను, పురాతన చరిత్రను ఆదివారం ఆర్థిక సమతా మండలి పూర్వ కార్యదర్శులు కీ.శే. వీరయ్య, నౌ గోరాల కుమార్తె సబల, అల్లుడు శ్రీధర్ దంపతులు సందర్శించారు. బెంగళూరు నుండి వచ్చిన వీరు స్థానిక బౌద్ధ మ్యూజియం, బౌద్ధ స్థూపం, ఇతర చారిత్రక చిహ్నాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతికి నిలయమైన ఈ ప్రాంతాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పర్యటనలో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ పాల్గొని, గతంలో ఆర్థిక సమతా మండలి (శ్రీకాకుళం) ద్వారా ఘంటసాల గ్రామంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను వివరించారు.

రోడ్డు వేసిన దృశ్యం

శరవేగంగా రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి పామర్రు : పామర్రు నుండి గుడివాడ వెళ్లే జాతీయ రహదారి అసంపూర్ణంగా నిర్మించిన విషయంపై కొన్ని రోజుల క్రితం ప్రజాశక్తి లో వచ్చిన వార్తకు స్పందనగా అధికారులు స్పందించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో జరిగిన ప్రమాదాలను జరగబోవు ప్రాణనష్టాన్ని నవంబర్ 17న ప్రజాశక్తి కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంతో స్థానిక అధికారులలో స్పందన కలిగి సమాచారాన్ని నేషనల్ హైవే అథారిటీకి చేరవేయడంతో హైవే అధికారులు రోడ్డు వేయవలసిన కాంట్రాక్టర్కు తగు సూచనలు చేశారు. ఈ మేరకు గత నాలుగు రోజులుగా రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా జరిగి విశాలవంతమైన జాతీయ రహదారి నిర్మాణం జరిగింది.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఉన్న శ్రీలంకమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ అన్నపురెడ్డి వెంకటస్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయం వద్ద ఆయనను ధర్మకర్తల మండలి సభ్యులు అభిమానులు కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మాజీ ఎంపీపీ బండి కనకదుర్గ, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్లు బచ్చు కృష్ణకుమారి, తుంగల గిరి, టిడిపి నాయకులు బండే రాఘవ, ముళ్ళపూడి శ్రీనివాసరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

బందరులో వీధికుక్కల బెడద

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : బందరులో వీధికుక్కలు రహదారుల వెంబడి విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతిరోజు విద్యార్థులు ఒంటరిగా అదే రోడ్డులో పాఠశాలకు, ట్యూషన్లకు వెళ్లాల్సిన పరిస్థితిలో అటువైపు వెళ్లాలంటేనే విద్యార్థులు, చిన్న పిల్లలు భయపడుతున్నారు. పట్టించుకోని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని స్థానికులు ఆక్షేపిస్తున్నారు. మొబైల్ వ్యాన్ రప్పించి కుక్కలకు మత్తుమందు ఇవ్వడం ద్వారా బంధించి దూర ప్రాంతాలకు తరలించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముగిసిన పద్య నాటికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజయవాడ కళాంజలి థియేటర్స్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పద్య నాటికలు ఆదివారం ముగిసాయి, కళాంజలి థియేటర్స్ నిర్వాహకులు రాజబాబు ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం మచిలీపట్నంలో పద్య నాటికలు, చింతామణి, సత్య హరిశ్చంద్ర పాత్రలు రూపంలో ప్రదర్శించారు. సత్య హరిశ్చంద్రగా దిరిశం శ్రీనివాస్, చంద్రమతిగా బేగ్ చక్కటి అభినయాన్ని కనపరిచారు. సత్యానికి కట్టుబడి భార్యాబిడ్డలను అమ్ము కొని చివరికి కాటికాపరిగా మారిన సత్యం నిలుస్తుందని నాటకం ద్వారా తెలియజేశారు. హార్మోనియం విద్వాంసులు ఏలేశ్వరపు పూర్ణచందర్రావు చక్కగా సంగీత సహకారం అందించారు. ప్రేక్షకులును ఆశాంతం నాటికలు మంత్రముగ్ధులను చేశాయి. ప్రజాకవి గుర్రం జాషువా పద్యాలతో కార్యక్రమం రక్తి కట్టించింది.

వంతెన బాగు చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో దళితపేటలకు వెళ్లే రోడ్లు శిథిలావస్థకు చేరి రోడ్లపై నడవాలంటే ఇబ్బంది కరంగా ఉన్నాయని, వాటిని అభివద్ధి పరచాలని మొవ్వ మండల సిపిఎంకార్యదర్శి శీలం నారాయణరావు ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చినముత్తేవిలో అయినం పూడి డ్రైనేజీపై ఉన్న వంతెన పాడైపోవడంతో ఆర్‌టిసి బస్సులు రాక నిడుమోలు, మంత్రిపాలెం, అవిరిపూడి, పాలంకిపాడు, చిన ముత్తేవి, కారకంపాడు తదితర ఆరు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వంతెన బాగుచేసి ఆర్‌టిసి బస్సులు నడిచేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనధికార లేఅవుట్లలో రిజిస్ట్రేషన్ నిలుపుదల

- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం గండి గుంట గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిది అనధికార లేఅ వుట్లలో రిజిస్ట్రేషన్లు చేయకుండా వాటిని 22ఎ లో చేర్చుతూ జిల్లా కలెక్టర్ జిల్లా రిజిస్ట్రార్లకు ఉత్తర్వు లు జారీ చేశారు. గ్రామంలోని అనధికార లేవుట్లలో కోట్ల రూపాయలు విలువచేసే కామన్ సైట్లు నిర్వాహకులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలను సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ లోకాయుక్తలో, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదుచేశారు. అనధికార లేఅవుట్లలో 226/3 సర్వే నంబరులో 72 సెంట్లు, 228/1ఎ లో మరో 75సెంట్ల కామన్ సైట్గా చూపించిన స్థలాన్ని ఓస్థానిక ప్రజా ప్రతినిధికి లేఅవుట్ యజమానికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయగా దానిని ఆప్రజాప్రతినిధి వ్యవసాయ భూమిగా చేసి పంటలు పండిస్తున్నారు. అదేవిధంగా కాటూరు రోడ్డులో రోటరీ నేత్ర వైద్యశాల సమీపాన లేఅవుట్లో రీసర్వే నంబర్లు 258/2, 259/1లో 33 సెంట్ల కామన్ సైట్ను యజమాని ఒకరికి అమ్మి రిజిస్ట్రేషన్ చేశాడు. దీంతో పాటు పలుచోట్ల వేసిన అనధికార లేఅవుట్లలో కామన్ సైట్లను గుట్టుచప్పుడు కాకుండా కొందరు స్థానికులు కొన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిరిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. ఫిర్యాదుల మేర జిల్లా పంచాయతీ అధికారి అరుణ ఇటీవల గండిగుంట వచ్చి అనధికార లేవుట్లు, వాటిలో విక్రయించిన కామన్ సైట్లు పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేశారు. ఆమేర జిల్లాకలెక్టర్ తొమ్మిది అనధికార లేఅవుట్లలో ఏవిధమైన రిజిస్ట్రేషన్లు చేయవద్దంటూ జిల్లా రిజిస్ట్రార్ కు ఉత్తర్వులు జారీ చేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి- ఉయ్యూరు : పేదల వైద్యఖర్చు లకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయావర్గాలకు తోడునీడగా నిలుస్తున్నారని ముదునూరు పీఏసీఎస్ చై ర్పర్సన్ పాలడుగు సత్యనారాయణ అన్నారు. గ్రామానికి చెందిన వీర్లపాటి చెన్నయ్య ఇటీవల ఆనారోగ్యంతో బాధపడుచూ హాస్పిటల్ వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా ఎల్‌ఒసీగా మంజూరైన రూ.2 లక్షల చెక్కు ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. మాజీ సర్పంచ్ జ్ఞానశేఖర్, టీడీపీ గ్రా మఅధ్యక్షుడు పామర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శి మహేశ్, మహిళా అధ్యక్షురాలు కుమారి పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న దృశ్యం

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బంటుమిల్లి : జగన్ పుట్టినరోజు సందర్భంగా బంటుమిల్లిలో ఆ పార్టీ నాయకులు భారీ రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ వైద్యులు డి హనుమంత్ హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ విభాగం కో ఆర్డినేటర్ హరికృష్ణతో కలసి వారి సిబ్బంది రక్తదాతల నుంచి రక్తం సేకరించారు. యాభై మందికి పైగా రక్తదానం చేశారు. వైసీపీ నాయకులు వైస్ సర్పంచ్ గొల్ల నవీన్,బొమ్మిడి నాగార్జున, చేబోయిన సముద్రయ్య, పెనుబోతు రాంబాబు, పెనుమాల నరేష్, ఈదా కిశోర్ పాల్గొన్నారు.

గురుమూర్తికి అభినందనలు

ప్రజాశక్తి-పామర్రు : కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ నూతన అధ్యక్షునిగా ఎంపికైన రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదివారం అభినందనలు తెలిపారు. ఉయ్యూరులోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో గురుమూర్తిని కలిసి ఆయన దుస్సాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి చాట్ల పెద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేత కార్మికులను ప్రోత్సహించాలి

- మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజయవాడ : చీరలకు ఆత్మ వుంటుందని, ప్రతి చీర వెనుకా ఒక నేత కార్మికుడి ఆత్మనివేదన వుంటుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ చీరల దినోత్సవం సందర్భంగా స్థానిక బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమం, కవి సమ్మేళనం, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తుమ్మా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ– చేనేతల జీవితాల్లో వెలుగులు నింపడానికి నేత వస్త్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేతోద్యమ సూరీడు ప్రగడ కోటయ్య, ఆధునిక తెలుగు నిఘంటుకర్తగా పలు గ్రంథాలు రాసి భాషోద్యమ సూరీడుగా రవ్వా శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారన్నారు. సుప్రసిద్ధ రచయిత, ఒయస్టీటు జనసేన చీఫ్ విప్ డా. యం.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రగడ కోటయ్య, రవ్వా శ్రీహరి వంటి చేనేత వర్గ మహనీయుల గుర్తు చేసుకుంటూ వారి పేరుతో అవార్డులు ఇవ్వడం ఎంతో శుభపరిణామమన్నారు. తితిదే ట్రస్టు బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ– అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ప్రపంచ చీరల దినోత్సవం జరపడం, చేనేత మహనీయుల పేరుతో అవార్డులు ఇవ్వటం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్సెల్ అవార్డును ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, జామ్దాని పట్టుచీరల నిర్మాత లొల్లా వీర వెంకట సత్యనారాయణలకు, ఆచార్య రవ్వా శ్రీహరి సాహితీ పురస్కారాన్ని మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి మహిళా అధ్యక్షురాలు వావిలాల సరళాదేవి, ఆధ్యాత్మిక రచయిత ఉపేంద్రగుప్తా, అగ్రికల్చర్ మాజీ ఏడీ జె.ఎన్.వి.ప్రసాద్, గోలి భాస్కరరావు, దివి మురళీకృష్ణ, నీలి కనకదుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అఖిలభారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ పర్యవేక్షించారు. తొలుత జరిగిన మహిళా కవి సమ్మేళనంలో పలువురు కవయిత్రులు తమ స్వీయ కవితాగానం చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికుల్ని అలరించాయి.

ఆహ్లాదంగా కరుణాంజలి కచేరీ

విజయవాడ : "హృదయ కరుణాంజలి ఈవెంట్స్" ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో... సినీ అగ్రనటులు చిరంజీవి, బాలకృష్ణలకు ఘంటసాల పాడిన నేపథ్య గీతాల ప్రత్యేక కచేరీ ఆహ్లాదంగా జరిగింది. "ఈవెంట్స్" వ్యవస్థాపకురాలు, గాయని.. కరుణ (జున్ను) నిర్వహణలో– బాలాజీదయాళ్, చిరు, సుకన్య, జి.మంగరాజు, మధుమోహన్, స్వర్ణలత, నాగమణి, దయామణి, సత్యశ్రీ, సూర్య, నడకుదుటి రూన్సీ,(గుంతకల్)రాజు, మున్నాభాయ్ తదితరులు పాడిన ఆయా సినిమాల్లోని పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి.

31న రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ నైట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : న్యూ ఇయర్ ని పరిష్కరించుకొని అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన హాయ్‌ల్యాండ్లో మ్యూజికల్ నైట్ జరగనుందని ఆస్కార్ అవార్డు సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. మ్యూజికల్ నైట్‌లో మాస్ పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఈ ఈవెంట్‌లో విజయవాడ, గుంటూరు ప్రజలందరూ పాల్గొనాలని ఆయన కోరారు. గవర్నర్‌పేట అప్సర థియేటర్ సమీపంలోని ఒక షోరూమ్‌లో న్యూ ఇయర్ సందర్భంగా నిర్వహించే మ్యూజికల్ నైట్ పోస్టర్ను రాహుల్ సిప్లిగంజ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన హాయ్ ల్యాండ్లో ఈ మ్యూజికల్ నైట్ జరగనుందని, తనతోపాటు మరో 30 మంది సింగర్స్ మ్యూజికల్ లైవ్ షోలో పాల్గొంటారని చెప్పారు. సుమారు 6000 మంది ప్రేక్షకులు మ్యూజికల్ నైట్‌కు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. మకుట శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ పార్టనర్ అరవింద్ బాబు మాట్లాడుతూ అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ లైవ్ షోకు తాము ప్రధాన స్పాన్సర్ గా ఉన్నామని తెలిపారు. అనంతరం అమిగోస్ ఈవెంట్స్ ప్రతినిధులు ఉయ్యూరి మాధురి, ప్రసన్న మాట్లాడుతూ మ్యూజికల్ నైట్‌కి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,టికెట్స్ బుక్ మై షో లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. మ్యూజికల్ నైట్ లో ప్రజలందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

తెలుగు సాహిత్యంలో కథ ప్రక్రియదే అగ్రతాంబూలం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : తెలుగు సాహిత్యంలో కథానికా ప్రక్రియదే అగ్రతాంబూలమని అవనిగడ్డ ఎమ్మెల్యే, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శ్రీకంఠ స్ఫూర్తి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక హోటల్లో ఆదివారం శ్రీ కంఠస్ఫూర్తి రచించిన కథల సంపుటి కథా మళ్ళీ ఆలామొదలైంది ఆవిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సాహిత్యంలో సమాజ చిత్రీకరణ కనిపించాలన్నారు. కథను సామాజిక ప్రయోజనానికి ఉపయోగించిన కథలు తెలుగు సాహిత్యంలో గురజాడతో మొదలు పెడితే ఎందరో కనిపిస్తారన్నారు. శ్రీపాద, కందుకూరి, చలం లాంటి కథకులు తెలుగు సాహిత్యంలో కథను సశ్యాకమలం చేశారన్నారు. తెలుగు కథలో కాలానుగుణమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. కథల సంపుటిని డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథాన్ని పరిచయం చేశారు. శ్రీ కంఠ స్ఫూర్తి గతంలో అనేక పుస్తకాలను రచించినట్లు తెలిపారు. శ్రీ కంఠస్ఫూర్తి కథలను అవధానుల మణిబాబు సమీక్షించారు. తొలి ప్రతిని సాహితీవేత్త యల్ శ్రీనివాసరాజు స్వీకరించారు. డాక్టర్ జీవీ పూర్ణచందు సభకు అధ్యక్షత వహించారు. సాహితీ ప్రముఖులు పాణ్యం దత్తాత్రేయ శర్మ, రసరాజు, డాక్టర్ ఎమ్ సుగుణరావు, ఆచార్య కొప్పరపు నారాయణమూర్తి, డాక్టర్ సాధనాల వెంకటస్వామి నాయుడు ఎల్ శివరామక ష్ణ?, సి హెచ్ వి సుబ్బయ్య, విజయ కనక దుర్గ పాల్గొన్నారు. వంశీ శ్రీ కంఠ సూర్తి నిర్వహించారు.

పిల్లా నూకమ్మకు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తెలుగుదేశం నాయకులు, ప్రముఖ న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు (పి.సి) మాతృమూర్తి పిళ్లా నూకమ్మ సంస్మరణ కార్యక్రమం ఆదివారం భవానీపురంలోని కొండవీడు అకాడమీలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు, వైసిపి రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్, ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్, చెన్నుపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, యలకల చలపతిరావు, మరుపిళ్ల రాజేష్, బీసీ సంఘం నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు, అర్బన్‌ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి కొనకళ్ళ విద్యాధరరావు, ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ ప్రతినిధి లింగిపల్లి రామకృష్ణ పిళ్లా నూకమ్మకు నివాళులర్పించారు. పిళ్లా శ్రీనివాసరావుకు సానుభూతి తెలిపారు.

శ్రీమతి అమరావతి ఆడిషన్స్‌కి విశేష స్పందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమరావతి అభివృద్ధితో పోటీ పడుతూ తేజస్ ఎలైట్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమతి అమరావతి సీజన్ –10 ఆడిషన్స్‌కు మహిళల నుంచి విశేష స్పందన లభించినట్లు తేజస్ ఎలైట్ ఈవెంట్స్ సీఈవో ప్రదీప్ చౌదరి తెలిపారు. ఆదివారం నగరంలోని హోటల్ నోవాటెల్‌లో నిర్వహించిన శ్రీమతి అమరావతి ఆడిషన్స్ అంగరంగ వైభవంగా జరిగాయి. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పారు. 35 ఏళ్లలోపు ఉన్న మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పదాహారణాల తెలుగింటి ఆడపడుచు సోయగాన్ని నిండైన చీరలో మేళవించి ర్యాంప్ వాక్‌లో పాల్గొని భారతీయంలో చీరకు ఉన్న ప్రత్యేకతను చాటారు. ఆడిషన్స్‌కు సుమారు 52 మంది రిజిస్టర్ అవగా 34 మంది స్వయంగా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఇక జనవరి 10న నగరంలోని ఐలా గార్డెన్‌లో ఫైనల్స్ జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫోనిక్స్ గ్రీన్ వ్యాలీ గ్రూప్ టైటిల్ స్పాన్సర్‌గాను, కో స్పాన్సర్‌గా వసుధ, మా జ్యువెలర్ వారు ఉన్నారని తెలిపారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ కళ్యాణి, డాక్టర్ పద్మజ, డాక్టర్ అనిత వ్యవహరించారు.

నేడు వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : డిసెంబర్ 22న కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితిని తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

అలరించిన గాత్ర కచేరీ

విజయవాడ : స్థానిక ప్రముఖ సంగీత గాత్ర కచేరీల నిర్వహణ సంస్థ "స్వరతరంగిణి" నెలవారీ కార్యక్రమంగా ఆదివారం రాత్రి గాంధీనగర్ విద్యా భారతి శ్రవణ సదనం (ఏసీ) శివరామ కృష్ణ క్షేత్ర ప్రాంగణం (రామకోటి)లో జరిగిన తుషార పూర్ణవల్లి గాత్ర కచేరీ ప్రేక్షకుల్ని ఆనంద డోలికల్లో తేలియాడించింది. శ్రీరాగం వర్ణం...(ఆదితాళం.. కరూర్ దేవుడు అయ్యర్ రచన), వల్లభ నాయకస్య... (బేగడ రాగం.. దీక్షితార్ రచన.. రూపక తాళం), తెర తీయగ రాదా.. (త్యాగరాజు రచన.. గౌళిపంతు రాగం.. ఆదితాళం), సుందరి... (ఆరభి రాగం.. త్యాగరాజు రచన.. మిశ్రచాపు తాళం), గౌరీ సుకుమారి... (వసంత రాగం.. నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు రచన.. ఆదితాళం) ఇత్యాది కీర్తనలకు వయోలిన్ పై కే సుబ్రహ్మణ్య రాజు, మదంగంపై డాక్టర్ కే అనిల్ కుమార్ అద్భుత సహకారం కార్యక్రమ స్థాయిని మరింతగా పెంచింది. ప్రతి కీర్తనకూ కరతాళ ధ్వనులు మారుమోగాయి.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు

విజయవాడ : "దశ్య వేదిక" ప్రేక్షక సంఘం ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమంగా ఆదివారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయం ఆడిటోరియంలో సంగీత, నాటక ప్రదర్శనలు అలరించాయి. సుసర్ల నందిని శ్రీనివాస్ శిష్యులు ఎన్.నిఖిల ప్రియ, ఎన్.షణ్ముఖ ప్రియలతో కలిసి వీణ వాద్య కచేరీ శ్రోతల్ని అలరించింది. ఎన్. శివశంకర్ మదంగంపై సహకరించారు. కార్యక్రమంలో రెండో భాగంగా కొడాలి గోపాలరావు 1962లో రచించిన సామాజిక నాటకం "ఛైర్మన్" రసరంజని, హైదరాబాద్ వారు ప్రదర్శించారు. కె.ఎస్. కృష్ణమూర్తి, పుండరీకాక్ష శర్మ, డొక్కా భాస్కర్, శశిధర్ ఘనాపురం, కె.కె.రెడ్డి, మంజునాథ్, అనిల్, శ్రీజ సాధినేని పాత్రలకు న్యాయం చేశారు. నాగరాజ్ (సంగీతం), మేకప్ బి.వి.రావు (మేకప్) సహకారం నప్పింది. నాటకరంగ అభివద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా డి.రామకోటేశ్వరరావును నిర్వాహకులు సత్కరించారు. దర్శకుడు మోహన్ సేనాపతిని కూడా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. కామినేని పట్టాభిరామయ్య హాజరయ్యారు. డా. ఎం.సి.దాస్, దొంతాల ప్రకాష్ పాల్గొన్నారు. హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్, నరేన్ బొర్రా, భాగ్యరాజ్ తదితరులు నిర్వహించారు.

'గుర్రం పాపిరెడ్డి' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో గుర్రం పాపిరెడ్డి చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రదర్శితం అవుతున్న విజయవాడలోని జయరాం థియేటర్‌కు చిత్ర యూనిట్ విచ్చేసి సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులను కలిసి కతజ్ఞతలు తెలియజేశారు. గుర్రం పాపిరెడ్డి చిత్రములోని కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పక వీక్షించాలని ఈ సందర్భంగా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రేక్షకులను కోరారు. హీరో నరేష్ అగస్త్య, హీరోయిన్ ఫరీయా అబ్దుల్లా జంటగా నటించిన గుర్రం పాపిరెడ్డి చిత్రం ఇటీవల విడుదలై ఘనవిజయం సాధించింది. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా యూనిట్ సభ్యులు గాంధీనగర్లోని జయరాం థియేటర్‌కు విచ్చేసి ప్రేక్షకులను కలిసి చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం విడుదలైన అన్ని కేంద్రాలలో హిట్ టాక్ సంపాదించి ప్రేక్షకులను అలరిస్తోందని తెలిపారు. ప్రముఖ కమెడియన్ జీవన్ మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మరో కమెడియన్ రాజ్‌కుమార్... కసిరెడ్డి మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం తన కెరీర్లో మరో గుర్తుండి పోయే చిత్రమని చెప్పారు. దర్శకుడు మురళి మనోహర్ మాట్లాడుతూ గుర్రం పాపిరెడ్డి చిత్రం అఖిలాంధ్ర ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో చిత్ర నిర్మాతలు వేణు సద్ది, అమర్ బుర్ర, జై కాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో రాణించిన వీరులపాడు ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఆదివారం జరిగిన లక్కిరెడ్డిహరి రెడ్డి స్టేడియం మైలవరంలో జరిగిన ఎన్టీఆర్ జిల్లాస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలలో వీర్లపాడు మండల ఉపాధ్యాయులు విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్ మ్యాచ్లో తిరువూరు డివిజన్‌పై 17 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించి జిల్లా క్రికెట్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్లో జిల్లా స్థాయిలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు విజయం సాధించడంతో మండల అభివద్ధి అధికారి రూప దేవి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోటేరు శ్రీలక్ష్మి మండల విద్యాశాఖ అధికారులు కెనడి పాల్ వెంకయ్య మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు విజయం సాధించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు .